నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- మోసపూరిత హామీలతో ఆగం కావొద్దు
- సీఎం కేసీఆర్‌తో అభివృద్ధి
- మరోసారి నన్ను ఆశీర్వదించండి
- బీఆర్‌ఎస్ మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పారువెల్ల ఆలయంలో ముడుపు కట్టి ప్రచారం ప్రారంభం

.. 16లో



గన్నేరువరం: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మానకొండూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి




ఆదిలాబాద్‌లో 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్‌ఎస్‌ఎస్' పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, చిత్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత



ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు

# సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్‌ఎస్‌ఎస్

## హస్తం పార్టీని కాపాడాలంటూ శ్రేణుల ఆందోళన బాట

.. 2లో

- ప్యారాచూట్ నేతలకు టికెట్ల కేటాయింపుపై అసంతృప్తిజ్వాల
- ఆదిలాబాద్‌లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కంది శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వడంపై తీవ్ర నిరసన
- సభ ఏర్పాటు చేసి వేలాది మంది నాయకుల ఆగ్రహం
- టికెట్లు అమ్ముకున్నారంటూ అధిష్టానంపై ఆరోపణలు
- తాను చనిపోతే ఆర్‌ఎస్‌ఎస్ కండువా కప్పాలన్న వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని సూటి ప్రశ్న
- అవసరమైతే రెబల్ అభ్యర్థిని బరిలోకి దింపుతామని స్పష్టీకరణ
- బోథ్ సీటు ఖరారుపై ఇచ్చోడలో వేలాది మందితో ర్యాలీ
- ఆదిలాబాద్, బోథ్ అభ్యర్థులను మార్చకపోతే రాజీనామాలు చేస్తామంటూ హెచ్చరిక

కాంగ్రెస్‌లో టికెట్ల కల్లోలం రేగుతున్నది. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోసిన వారిని కాదని, ప్యారాచూట్ నాయకులకు ఇవ్వడంపై అగ్గి రాజుకున్నది. ఆదిలాబాద్‌లో ఎన్‌ఆర్‌ఐ కంది శ్రీనివాస్‌రెడ్డికి సీటు కేటాయించడంపై అట్టుడుకుతున్నది. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఏకంగా సోమవారం ఆ జిల్లాకేంద్రంలో 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్‌ఎస్‌ఎస్' పేరిట సమావేశం నిర్వహించి, అధిష్టానం తీరుపై నిప్పులు చెరిగారు. తాను చనిపోతే ఆర్‌ఎస్‌ఎస్ కండువా కప్పాలన్న వ్యక్తికి టికెట్ ఎలా ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్రలో ప్యారాచూట్ నాయకులకు టికెట్ ఇచ్చేది లేదన్న రాహుల్‌గాంధీ, ఇప్పుడెలా కేటాయించారంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధిష్టానం, రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకుంటే శ్రీనివాస్‌రెడ్డి కొన్నారంటూ తీవ్రంగా ఆరోపించారు. అలాంటి వ్యక్తి కోసం పని చేసే ప్రసక్తే లేదని, ఆదిలాబాద్, బోథ్ అభ్యర్థులను మార్చకపోతే పార్టీకి రాజీనామా చేస్తామని తేల్చిచెప్పారు. అధిష్టానం నుంచి అనుకూలమైన నిర్ణయం రాకపోతే మాజీ మంత్రి రామచంద్రారెడ్డి అల్లుడు సంజీవరెడ్డిని రెబల్‌గా బరిలోకి దింపుతామని స్పష్టం చేశారు. కాగా, బోథ్‌లో కూడా సీనియర్లను కాదని వన్నెల అశోక్‌కు టికెట్ ఇవ్వడంపై ఇచ్చోడలో భారీ ర్యాలీ తీసి నిరసన తెలిపారు. - ఆదిలాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)

## కాంగ్రెస్ టికెట్లు అమ్ముకుంటోంది

- అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లోకి
- కొత్త జైపాల్ రెడ్డి
- నేడు హైదరాబాద్‌లో చేరిక

.. 16లో



## బీజేపీవి హత్యా రాజకీయాలు



హుజురాబాద్‌టౌన్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హుజురాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

- ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నాన్ని ఖండిస్తున్నాం
- హుజురాబాద్‌లో ఈటలదీ హత్యా రాజకీయమే
- తెలంగాణ ప్రజలు ఇలాంటివి సహించరు
- ఈ ఎన్నికల్లో కచ్చితంగా గుణపాఠం చెప్తరు
- విలేకరుల సమావేశంలో హుజురాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

.. 11లో

## తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టొద్దు

.. 14లో

- విపక్షాలకు అధికారమిస్తే 50 ఏండ్లు వెనక్కి వెళ్తాం
- మహిళలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- ఆడబిడ్డల ఆశీర్వాదమే కొండంత బలం
- మంత్రి గంగుల కమలాకర్
- కరీంనగర్‌లో పలు కార్యక్రమాలకు హాజరు

పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దొంగల చేతుల్లో పెట్టవద్దని, విపక్షాలకు అధికారం ఇస్తే తెలంగాణ మరో 50 ఏళ్లు వెనక్కి పోతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి, బీఆర్‌ఎస్ కరీంనగర్ అభ్యర్థి గంగుల కమలాకర్ సూచించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. తర్వాత తన నివాసంలో బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సంతోషితోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు, ప్యారడైజ్ విద్యా సంస్థల అధినేత ఫాతిమారెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీతారాంపూర్‌లో 20, 21వ డివిజన్లకు సంబంధించిన మహిళల ఆత్మీయ సమ్మేళనం, తర్వాత పద్మనగర్‌లో నిర్వహించిన కరీంనగర్ ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. - కార్పొరేషన్, అక్టోబర్ 30

కరీంనగర్: మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్





రామడుగు : రుద్రారంలో మహిళలకు నమస్కరిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

## అక్కున చేర్చుకోండి.. మీ రుణం తీర్చుకుంటా

.. 11లో

- మీ ప్రాంతం బిడ్డను..ఆదరించి గెలిపించండి
- కాంగ్రెస్, బీజేపీ మాయమాటలతో మోసపోయి గోసపడొద్దు
- సీఎం కేసీఆర్‌తోనే అగ్రస్థానంలో తెలంగాణ
- చొప్పదండి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- రామడుగు మండలంలో ప్రచారం